జోగుళాంబ ఆలయానికి మహర్దశ

- ప్రసాద్ స్కీం కింద మౌలిక వసతుల కల్పన
- జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్
- వర్చువల్ పద్ధతిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రారంభించిన పీఎం మోదీ

గద్వాల, మార్చి 7 : అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ చేకూరనున్నదని జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్ అభిప్రాయపడ్డారు. గురువారం జోగుళాంబ ఆలయంలో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీనగర్ నుంచి వర్చువల్‌గా స్వదేశీ దర్శన్‌లో భాగంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జోగుళాంబ గద్వాల ఐడీవోసీ సమావేశహాల్ నుంచి కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభ దృశ్యాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. దేశంలో రూ.6,400 కోట్లతో 53 ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసాద్ స్కీం భవనాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా రూ.38 కోట్లతో భక్తుల సౌకర్యార్థం పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉద్దేశించిన ప్రసాద్ పథకం దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తూ టెంపుల్ టూరిజంను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. మూడెకరాల్లో భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం, వంటగది, ఓపెన్ ఎయిర్ థియేటర్, వసతి భవనం, స్నానాల గదులు, లయం నుంచి పర్యాటకుల వసతి భవనం వరకు సీసీ రోడ్డు, కారు పార్కింగ్ వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించామన్నారు. ఇప్పటివరకు సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో అధికారులు వీరభద్రప్ప, పురేందర్, ప్రవీణ్‌కుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో

పాలమూరుకు రెండోస్థానం

మంత్రి పొన్నం ప్రభాకర్‌చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్‌టీసీ) నిర్వహించిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ 2023-24లో రాష్ట్రస్థాయిలో మహబూబ్‌నగర్ రీజియన్ రెండోస్థానంలో నిలిచింది. గురువారం ఆర్టీసీ భవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా రూ.75వేల నగదు, అవార్డును మహబూబ్‌నగర్ ఆర్ఎం శ్రీదేవి అందుకున్నారు. అదేవిధంగా డిప్యూటీ ఆర్ఎంలు బాలూనాయక్, శ్యామలతోపాటు డిపో మేనేజర్లు సుజాత(మహబూబ్‌నగర్), సుధ(నారయణపేట), ప్రసాద్(అచ్చంపేట), ఉమాశంకర్(కొల్లాపూర్), శ్రీకాంత్(కల్వకుర్తి), దేవరాజ్(నాగర్‌కర్నూల్), వేణుగోపాల్(వనపర్తి), మంజుల(గద్వాల), ఉష(షాద్‌నగర్)కు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

అద్దాలు పంపిణీ చేస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి, మార్చి 7 : ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్దగూడెం శివారులోని రేడియంట్ పాఠశాలలో పరావస్తు క్రియేటివ్, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై 262మందికి అద్దాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐపీసీ స్టేట్ కన్వీనర్ డాక్టర్ అదిత్యరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్, మాజీ ఎంపీపీ జితేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు మరో అవకాశం

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, మార్చి 7 : ఏప్రిల్ 1, 2024 నాటికి జిల్లాలో 18ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ మరోసారి అవకాశం కల్పించిదని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 1 నాటికి 18 ఏండ్లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఎన్నికల నామినేషన్ వేసే చివరి రోజు వరకు కూడా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు యువతకు అవగాహన కల్పించేందుకు సహకరించాలన్నారు. తుది ఓటరు జాబితా తర్వాత వచ్చిన ఫిర్యాదులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తారని, ఇప్పటివరకు 79 డబుల్ ఓటర్లను గుర్తించి తొలిగించారన్నారు. ఇంకా ఏమైనా సలహాలు , సూచనలు ఇవ్వాల్సిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. దీనితో ఎఫిక్ కార్డులు సకాలంలో ఓటర్లకు అందేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. సమీక్షా సమావేశంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ నగేశ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు శంకర్, మొహ్మద్, వేణాచారి, సయ్యద్ జమీల్, రమేశ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపుపై అవగాహన సదస్సు

వనపర్తి,మార్చి 7: జిల్లాలోని కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు, పరీక్షల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించగా కార్యక్రమానికి డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 24 వతేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, జిల్లా లెప్రసీ అధికారి వంశీ కృష్ణ , వైద్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311802-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మహిళలు ప్రతి రంగంలో రాణించాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మహిళా ఉద్యోగినిస న్మానిస్తున్నకలె క్టర్

వనపర్తిలో ప్రశంసాప త్రంఅం దజేస్తున్న అదనపు కలెక్టర్

వనపర్తిలో మాట్లాడుతున్నజి ల్లా జడ్జి ఎం.ఆర్ సునీత

గద్వాల, మార్చి 7 : ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ప్రతి రంగంలో రాణించడం సంతోషంగా ఉందని కలెక్టర్ సంతోష్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మహిళా ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అనుకుంటే సాధించ లేనిది అంటూ ఏదీ లేదన్నారు. మహిళలను కాపాడుకో వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు, జెడ్పీసీఈవో కాంతమ్మ పాల్గొన్నారు.

ఆదిపరాశక్తిగా ఎదగాలి

సమాజంలో మహిళలు ఆదిపరాశక్తిగా ఎదగాలని, ప్రతి మహిళ ఒక లక్ష్యం ఎంచుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి గంటా కవితాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోని శ్రీసత్యసాయి డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వినీలాబాలరాజు, ఉపాధ్యాయులు జ్యోతి, సునీత, పారిజాత, శారద పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

గద్వాల అర్బన్, మార్చి 7 : ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని మొదటి అదనపు కోర్టు జడ్జి అనిరోజ్ క్రిస్టియన్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో జడ్జీలు కవితాదేవి, ప్రభాకర్, ఉదయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

సత్తాచాటుతున్న మహిళలు

వనపర్తి టౌన్, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవ వేడుకలను చిన్నారులతో కేక్ కట్ చేయించి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రతి మహిళా చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, తెలంగాణ గవర్నర్ తమిళ్‌సై సౌందరరాజన్ , ఎస్పీ రక్షితా మూర్తి కూడా మహిళలే కావడం విశేషమన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ సీతారాం, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, డీఆర్డీవో ఉమాదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి నుషిత, వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మయి, సీడీపీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, ఉద్యోగులు ఉన్నారు.

మహిళాభ్యున్నతితోనే..

వనపర్తి టౌన్, మార్చి 7 : సమాజంలో మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తేనే సమసమాజ నిర్మాణం రూపుదిద్దుకుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి వి.రజిని మాట్లాడుతూ స్త్రీలను గౌరవించాలని వారిని నిందించకుండా ప్రోత్సహిం చాలన్నారు. కార్యక్రమంలో జడ్జీలు వై.జానకి, శ్రీలత, రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ..

వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఎం ఉమాదేవితో పాటు 43 మంది మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జీహెచ్ఎం రమణయ్య, వెంకయ్య, నూర్జాహాన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ఆత్మకూరు, మార్చి 7: మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆత్మకూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శిరీష అన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జడ్జి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రియాదవ్ మెజిస్ట్రేట్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, న్యాయవాదులు, మెప్మా, అంగన్‌వాడీ, ఆశ, పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి, మార్చి 7 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలుగు భాష పండితుడు గిరిరాజయ్య తెలిపారు. ముందుగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాళ్లు పర్వీన్, నాగలక్ష్మి, సునీతలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివయ్య, కురుమూర్తి, నాగరాజు, ఖాదర్‌బాషా, జగదీశ్‌బాబు, మల్లేశ్, శాంతన్న, గోవింద్, సాయిచందర్, రఫీ, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

అయిజలో..

అయిజ, మార్చి 7 : పట్టణంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాజ్‌కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిట్‌నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కమలాదేవి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ తాహేర్, రిటైర్డ్ ఎంఈవో మేరమ్మ, రాజ్‌కుమార్ ఫౌండేషన్ నిర్వాహకురాలు రత్నకుమారి, మహిళలు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, మార్చి 7: మండలంలోని రంగాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను గురువారం ఎంఈవో జయరాములు ఘనంగా సన్మానించారు.

అలంపూర్‌లో..

అలంపూర్, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని క్యాతూరులో భవిష్య భారత్ కోఆర్డినేటర్ నాగరాజు, వీఎస్టీ కేర్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అముతుల్, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎన్‌జీవో సిబ్బంది పాల్గొన్నారు.

పదోపటాలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి7: మండలంలోని పదో పటాలంలో మహిళా దినోత్సవం సందర్భంగా కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పటాలంలోని మహిళా సిబ్బంది , సాయుధ స్కూల్ టీచర్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలను కమాండెంట్ అభినందించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు, ఆర్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్,మార్చి7: మండలంలోని బండపల్లి ప్రాథమిక పాఠశాలలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పద్మమ్మను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయి ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాముడు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

అయిజ, మార్చి 7 : మండలంలోని సింధనూర్‌లో శివ రామాంజనేయస్వామి ఆలయంలో భ్రమరి సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ చేశారు. అనంతరం ఆది దంపతుల మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో పందిరి వేసి పూలతో అలంకరించారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

వనపర్తి టౌన్, మార్చి 7 : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్వేతానగర్‌లో ఉన్న బ్రహ్మకుమారి ఈశ్వరీ మఠంలో గురువారం శివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి హాజరై ద్వాదశ జ్యోతిర్లింగ మండపాన్ని ఆయన ఆవిష్కరించారు. 88వ శివ జయంతిని పురస్కరించుకొని మహా శివరాత్రి వేడుకలను 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు బ్రహ్మకుమారీ మఠం నిర్వాహకురాలు శోభ, నాగమణిలు చెప్పారు.

నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ

ఖిల్లాఘణపురం, మార్చి 7 : మండల కేంద్రంలోని కురువ గేరి శివాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని గురువారం నవగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన నిర్వాహకులు , అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నవగ్రహాలను ప్రతిష్ఠించారు. మండడి గోపాల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి నవగ్రహాలను ఆలయానికి వితరణ చేశారని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

పెబ్బేరు/పాన్‌గల్/వడ్డేపల్లి,,మార్చి 7 : జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ పాఠశాలల్లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. పెబ్బేరు మండలం రంగాపురం ప్రాథమిక పాఠశాల, పాన్‌గల్ మండలంలోని రేమద్దుల గ్రామంలోని న్యూవిజన్ కాన్సెప్ట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు పాల్గొన్నారు.వడ్డేపల్లి మండలం తనగల ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా అక్షిత, ఎంఈవోగా రుషికుమార్, హెచ్ ఎంగా శివ, పీఈటిగా జ్యోతి, అటెండర్‌గా రాము వ్యవరించారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.గంధర్ రెడ్డి ,ఉపాధ్యాయులు పద్మావతమ్మ, అయ్యన్న, శశికళ, భోగేశ్వరయ్య, సురేశ్ , ఎంవీ ఫౌండేషన్ హనిమిరెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కొత్తకోట, మార్చి 7 : పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో గురువారం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్సై మంజునాథ్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అశోక్, అరుణ, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

మెరుగైన వైద్యం అందించాలి :డీఎంహెచ్‌వో శశికళ

అయిజ, మార్చి 7 : ప్రజలకు మెరుగైన వైద్య సేవ లందించాలని డీఎంహెచ్‌వో శశికళ ప్రైవేటు దవాఖానల యా జమాన్యాలను ఆదేశించారు. గురువారం పట్టణంలోని పీహెచ్‌సీలో పట్టణంలోని ప్రైవేటు దవాఖానల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు దవాఖానల్లో రాత్రి వేళ వైద్యం అందించక పోవడంతో క్షతగాత్రులు, సీరియస్‌గా ఉన్న పేషెంట్లను కర్నూల్, గద్వాలకు తరలించేలోగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి వేళల్లో వైద్యం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రోగులకు అవసరమైన వైద్యం అందించాల్సిన అవసరం డాక్టర్లపై ఉందన్నారు. మా పరిధిలో చికిత్స అందిస్తామని, రోగి పరిస్థితిమేరకు పెద్ద దవాఖానలకు రెఫర్ చేస్తామని ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలు డీఎంహెచ్‌వోకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్‌రెడ్డి, ఎంపీహెచ్ఈవో ఓబులేశ్, డాక్టర్లు కిరణ్, విశ్వక్, నాగార్జున, పుష్ప, ప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రమిస్తున్న ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి

అదనపు వైద్యులను నియమించాలి

అయిజ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు వైద్యులను నియమించాలని ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి గురువారం డీఎంహెచ్‌వో శశికళల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని 28 గ్రామ పం చాయతీల్లో లక్ష 2 వేల 126 జనాభా ఉందని, అయిజ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తుండటంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు, ప్రసవాలు చేసేందుకు ప్రత్యేకంగా డాక్టర్‌ను నియమించాలని కోరారు. ఇందుకు డీఎంహెచ్‌వో సానుకూలంగా స్పందించినట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుందర్‌రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

వనపర్తి, మార్చి 7 : స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో మహిళా దినోత్సవాని పురస్కరించుకొని స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మహిళల సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ప్రజావైద్యాశాల నిర్వాహకుడు డాక్టర్ మురళీధర్‌తో కలిసి డీఎంహెచ్‌వో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు సన్మానించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా 30 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రావుల హేమవర్ధన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు యాదగిరి, యువకులు కుమార్, గోపాల్, సాయి, దేవేందర్, ప్రభాస్ పాల్గొన్నారు.

మహా శివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

- నేడు ఆది దంపతుల కల్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీలు

అయిజ, మార్చి 7 : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అయిజ పట్టణంతోపాటు మండలం లోని వివిధ గ్రామాల్లోని శైవక్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏ ర్పాట్లు చేశారు. గురువారం ఆయా ఆలయాల్లో తుంగభద్ర నదీ జలాలతో అభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, పందిర్ల నిర్మాణం, ఎడుర్కోళ్లు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణంతోపాటు మండలంలోని శివాలయాల్లో శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి 12 గంటల మధ్య వేద పండితుల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. అందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు పూర్తి చేశారు.

గద్వాలలో..

గద్వాలటౌన్, మార్చి 7 : మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లాకేంద్రలోని ఆయా ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. అలాగే బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఓంశాంతి పీస్ పార్కులో పూజలు నిర్వహిస్తున్నారు. శివరాత్రిని పురస్కరించుకుని సహస్ర లింగ దర్శన ఏర్పాట్లు చేపట్టారు.

మల్దకల్‌లో..

మల్దకల్, మార్చి 7 : మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ శివాలయాన్ని గురువారం ఆలయ అధికారులు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్